# రిట్రెంచ్‌మెంట్



యర్రంశెట్టి శాయి

జయ వాచీ చూసుకొంది.

అయిదూనలభై.

పది నిమిషాలు ఆలస్యం అయిపోయింది. అయిదున్నరకల్లా ఇంటి దగ్గరుండాల్సింది. మనసులో అశాంతి రగులుకొంటోంది. ఏమయింది? ఎందుకింత వరకూ రాలేదు? పెళ్ళయి అయిదేళ్ళవుతోంది. తనకు తెలీకుండా ఏరోజూ ఎక్కడికీ వెళ్ళలేదు. సాయంత్రం అయిదు తర్వాత కంపెనీలో వుండడు. బయటికొచ్చి నుంచుంది జయ. ఎండ వేగంగా ఉపసంహరించుకొంటోంది. తోటలో క్రోటన్స్ మొక్కల మధ్య నీలిమ ప్రక్కింటి పిల్లకు [illegible] ఆరిందాలా ఇంగ్లీష్‌లో కబుర్లు చెప్తోంది. ఆ పిల్ల కళ్ళు చక్రాలంత పెద్దవి చేసి ఆశ్చర్యంగా వింటోంది. జయకు నవ్వు వచ్చింది. ఇదెప్పుడూ ఏనుగుని చూడలేదు గానీ, చూసిన వాళ్ళకంటె ఎక్కువగా వర్ణించి చెప్తోందా పిల్లకు.

'నీలీ!'

'యస్ మమ్మీ!' పరిగెత్తుకొచ్చింది నీలి.

'నీకు తెలియం దాన్ని గురించి అలా అబద్ధాలు చెప్పకూడదు...'

'బట్ ... ఐ నో ఎలిఫెంట్ మమ్మీ ... ఇటీజ్ ...'

'తెలుగులో మాట్లాడు!' గద్దించింది జయ.

'నేను ఏనుగుకి చూశాడు మమ్మీ!'

'ఎక్కడ?' నవ్వు ఆపుకొంటూ అడిగింది జయ.

'ఇన్ ది మాగజైన్...'

'తెలుగు...'

'డాడీ తెచ్చిన పుస్తకం మీద...'

దూరంగా స్కూటర్ శబ్దం వినిపించి గేటు దగ్గరకు పరిగెత్తింది జయ.

స్కూటర్ ఇంటిముందునుంచి ఆగకుండా వెళ్ళిపోయింది.

'దట్టీజ్ నాట్ డాడీ మమ్మీ!'

జయ ఇంట్లోకి నడిచి డ్రాయింగ్

కూరలో కూర్చుండిపోయిరది: ఆలస్యమౌతోంది. ఏమయింది? స్కూటర్ చెడిపోయిందా? యాక్సిడెంట్ అయిందా? అశాంతి పేరుకు పోతోంది. క్షణం గంటలా వుంది. రేడియో ఆన్ చేసింది. పదేళ్ళక్రితం రిలీజయిన తెలుగు సినిమా పాటలు ... గొంతు నొక్కినట్లు ఊరుకుండిపోయింది రేడియో న్యూస్‌పేపర్ చేతుల్లోకి తీసుకొందామె.

'ఇందిరా వేవ్ ఆన్ ... కాంగ్రెస్ ఆర్ వాన్ ది ఎలక్షన్స్... శ్రీ డై విత్ హంగర్.'

స్విట్జర్లాండ్ రికగ్నైజెస్ బంగ్లాదేశ్.

కరుణానిధి డినైన్స్ ఎనీ సెసిషన్ మూవ్.

పేపరు విసురుగా టేబుల్‌మీద పడింది.

ఆరు దాటింది.

స్కూటర్ ఇంటిముందుకొచ్చి ఆగిన శబ్దం గుండె గాలితో తేలిపోయింది.

'డాడీ!'

'కమాన్ నీలీ!'

'డిడ్ యూ బ్రింగ్ చాక్‌లెట్స్?'

నీలి పరిగెత్తుకు వెళ్ళిపోయినట్లుంది. మెట్లమీద బూట్ల చప్పుడు. అలసిపోయిన మొహం—చిరాగ్గా ఉన్న చూపూ—పెదాల మీదకు బలవంతంగా లాక్కొస్తున్న చిరునవ్వూ—

'సారీ!' మొఖం మీద భావాలన్నిటినీ చెరిపేస్తూ నవ్వాడు.

షర్టు విప్పి షర్ట్ హాంగర్‌కి తగిలించి ఆమె ప్రక్కనే కూలబడ్డాడు. జయ ఏమీ మాట్లాడలేదు. లోపలికెళ్ళి కప్పునిండా టీ తీసుకొచ్చి అతని ముందుంచింది.

కప్పు అందుకోబోతూ ఏదో గుర్తుకొచ్చినవాడిలా ఆగిపోయాడతను.

'మర్చిపోయావా?'

జయ చిరాకుపడింది. 'వద్దు! నాకు త్రాగాలని లేదు!'

'ప్లీజ్!'

ఆ ప్లీజ్‌ని ఎదిరించే శక్తి తనకు లేదు. అక్కడే అతనిముందు చిత్తుగా ఓడిపోయి సర్వస్వం అతనికి ధారపోసి దాసురాలయిపోయింది.

అతని చేతుల్లోని కప్పు తీసుకొని రెండు గుక్కలు త్రాగి మళ్ళీ అతని కందించింది.

త్రాగేసి ఆమె భుజంమీద చేయివేసి చిన్నగా నవ్వాడతను.

'వాడు...చారిగాడు తెలుసుగా—రాస్కెల్! ఇప్పుడే వస్తానన్జెప్పి స్కూటర్ తీసుకు పోయాడు. ...తీసుకెళ్ళి—ఓ! అంతే తీసుకెళ్ళాడు. అయిదున్నరయ్యాక తిరిగి వచ్చాడు ... అంతవరకూ ఆఫీసులోనే... నువ్వెదురు చూస్తుంటావని తెలుసు...కాని చారి...స్కూటర్ ... ఎప్పుడూ అడగలేదు వాడు...ఇదే మొదటిసారి...పోనీలేగదాని...'

ఠక్కున ఆగిపోయాడు రాజ్.

'హనీ!' అన్నాడు జయ భుజాలు పట్టుకొని కుదుపుతూ. జయ కిటికీలోనుంచి బయటకు చూస్తున్నదల్లా మెల్లగా తల త్రిప్పి అతని కళ్ళల్లోకి చూసింది. రాజా కొంచెం తేటబడ్డాడు.

'ఆర్ యూ ఆల్‌రైట్ హనీ! అలా డల్‌గా ఉన్నావేం?' రెండు చేతుల్తోను ఆమెను లేవనెత్తి తన వళ్లో కూర్చోపెట్టుకొన్నాడతను.

'వదలు! నీలి వస్తుందేమో!' లేవబోయింది జయ.

'ఊహు! రాదు! ఆడుకొంటోంది. అది సరేగాని నువ్వెందుకలా ఉన్నావ్?' ఆప్యాయంగా ఆమెను గుండెలకు హత్తుకొంటూ అడిగాడతను.

'నీ కోసం ఎదురు చూశానుగదా! కొంచెం డిజప్పాయింట్‌మెంట్! అంతే!!'

'మర్చిపో! వచ్చేశానుగదా! ఎప్పుడోసారిలా అవుతూంటుంది...'

'మమ్మీ! వాటీజ్ ది టైమ్ నౌ?' లోపలికొస్తూ అడిగింది నీలి.

ఒక్క ఉదుటున అతని చేతుల్నుంచి విడివడి లేచినుంచుంది జయ.

'సిక్స్‌థర్టీ'

'ఓ. కే!' అంటూ లోపలకు పరిగెత్తింది.

భోజనాలు ముగించి వెన్నెల్లో క్రోటన్స్ మొక్కల మధ్య కూర్చున్నారు రాజా.

'హనీ!'

'ఏమిటి?'

'నువ్వేమిటో ఆలోచిస్తున్నట్లున్నావ్?'

'అవును!'

'ఏమిటది?'

'ఓ సామెత గుర్తొచ్చింది. కామెర్లకళ్ళు వాడికి లోకమంతా పచ్చగా కనబడుతుందట...'

'అంటే?' అర్థం కానట్లు అడిగాడు రాజా.

జయ కిలకిల నవ్వింది. వెన్నెల్లో ఆమె అందమైన పలువరుస మనోహరంగా కన్పించిందతనికి.

రాజా ఆమె దగ్గరగా జరిగి చెవిపట్టుకొని మెలి పెట్టాడు.

'ఓహ్! ముద్దుచెయ్యి! వదులు! నొప్పెడుతోంది!'

చెవి పట్టుకొనే ఆమె మొఖం మీద ముద్దు పెట్టుకొన్నాడతను.

'ఇదిగో! నీకు మర్యాద తెలీదా?'

చెవి వదిలేశాడు రాజా.

'లేపోతే ఏమిటీ? నువ్వు చెప్పిన కథేమి బావుండలేదు...ఇంకోటేదైనా ఆలోచించి చెప్పు త్వరగా...'

ఖంగారు పడ్డాడు రాజా 'ఏ కథా?'

'అదే చారిగాడూ—స్కూటర్ కథ!'

'నమ్ముకొన్న ఆడకూతురు దగ్గర అబద్ధాలు చెప్పటం నాకిష్టం లేదు...సరే నువ్వు ఇలాగా అనుకొంటూ కూర్చో నాకు నిద్రొస్తూంది ... వెళ్ళి పడుకొంటాను.' లేచి వెళ్తూ అన్నాడు రాజా. జయ కూడా గట్టిగా నవ్వుతూ అతని వెనుకే నడిచింది.

అర్ధరాత్రి దాటుతోంది. గడియారం అంతకుముందే పన్నెండు కొట్టింది. వెన్నెల మరింత కాంతి పుంజుకొని కిటికీలో నుంచి మంచం మీదకు ప్రవహిస్తోంది.

రాజాకి నిద్ర పట్టటం లేదు. చంద్రుడి వంకే చూస్తున్నాడు. తన గుండెల మీద పడిన వల్లని జయ చేతిని పట్టుకొని ఆమె వంక చూశాడు. పెద్ద కళ్ళు చేసుకొని ఏదో ఆలోచిస్తూందామె.

'హనీ!' ఆశ్చర్యంగా పిలిచాడు రాజా.

'ఊఁ!'

'ఇంకా నిద్రపోలేదూ?'

'ఊహు!'

'ఎందుకని?'

'ఏమో!'

కొద్ది క్షణాలు ఆగాడతను.

మెల్లగా ప్రక్కకు తిరిగి ఆమెను దగ్గరకు లాక్కొన్నాడు.

'నేనే ఓడిపోయాను హనీ! నీ దగ్గర నిజం దాచబోయాను!' అతని కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయి. జయ ఆనందంతో ఊగిపోయింది. అతని మొఖాన్ని తన గుండెల మీద గాఢంగా హత్తుకొంది.

'నాకు తెలుసు రాజా! నువ్వు నా దగ్గరేమీ దాయలేవు! అసలేమయింది?'

# రిట్రెంచ్‌మెంట్

'ఆ దుర్మార్గుని చేతిలోని నిన్నూ మన శాంతి కరువుచేయటం ఇష్టంలేక ఊరుకొన్నాను... అంతే హనీ! అంతకంటె మరో ఉద్దేశ్యం లేదు!'

'అన్యాయం రాజా! మనం ఒకరికొకరు పూర్తిగా అర్థం చేసుకొన్నాం! ఆ నమ్మకంతోనే ఒకటయ్యాం ... మనవాళ్లెవ్వరికీ ఇష్టంలేకపోయినా!'

'సాయంత్రం మా కంపెనీ డైరెక్టర్ల మీటింగ్ జరిగింది. కంపెనీకి గత సంవత్సరం వచ్చిన నష్టాల మూలంగా సగం సిబ్బందిని రిట్రెంచ్‌మెంట్ చేయదలుచుకొన్నారు. అందుకు ముందుగా బలయ్యేది నేనే...బహుశా ఓ నెల్రోజుల్లోపలే ఈ ఉద్యోగం ఊడిపోతుంది...ఆ తరువాత... మరో ఉద్యోగం అంత తేలిగ్గా దొరుకుతుందని కూడా అనుకోను!...'

జయ ఏమీ మాట్లాడలేదు. ఏదో ఆలోచిస్తూండిపోయింది. చంద్రుడి వంక చూస్తూండగానే నల్లటి మేఘం ఒకటి వచ్చి చంద్రుడిని మూసివేసింది.

'హనీ?'

'ఊఁ!'

'భయంగా ఉందా?'

'ఎందుకూ?'

'ఉద్యోగం పోతుందని!'

నవ్వింది జయ.

'ఓ పిచ్చి రాజా!'

'ఏమిటి?'

'ఆ చంద్రుడిని [illegible]?'

[illegible]

'అంతే రాజా! [illegible] వెలుగే [illegible]'

'అర్థమయింది...' ప్రేమగా ఆమె వంక చూస్తూ అన్నాడు రాజు.

'హనీ!'

'ఊఁ!'

'నువ్వు దేవతవి!'

అతని కౌగిట్లో పూర్తిగా ఇమిడిపోయింది జయ.

నెల రోజుల్లోగానే అతని ఉద్యోగం పోయింది. అంతకుముందు నుంచే ఉద్యోగం వేట మొదలయింది, ఐదు నెలలయినా ఎక్కడా అది దొరికే సూచన కూడా కనిపించలేదు. రాన్రాను నిరాశ పెరుగుతోంది. ఈ ఆరునెలల్లోనూ బాంక్‌లోని బాలెన్సూ—స్కూటరూ కలిసి ఆ కుటుంబాన్ని ఆదుకొన్నాయి. ఉదయమే లేవడం—కాఫీటిఫినూ తీసుకొని ఉద్యోగం కోసం బయల్దేరటం తిరిగి తిరిగి రాత్రికి ఇల్లు చేరుకోవడం — అతని దిన చర్యగా తయారయింది. ఇకముందు గడవటం ఎలా అన్న ప్రశ్న అతన్ని పీడించేస్తోంది. రాత్రుళ్ళు అసలు నిద్ర పట్టటం లేదు.

'నీకో విషయం చెప్దామనుకొంటున్నాను!' అంది జయ రాత్రి అతను భోజనం చేశాక.

'ఊఁ!' అన్నాడతను.

'ఈ యింటికి నూటయాభై రూపాయలు అద్దె ఇస్తున్నాం—ఇలా ఎన్నాళ్ళివ్వగలం? మరేదైనా చిన్న ఇల్లు తక్కువ అద్దెలో చూడు! వీలైనంత త్వరగా వీలయితే—రేపే—చూస్తే మంచిది...'

## గగనకుసుమాలు

ఎక్కడివీ చిరు మొగ్గలు
గగనంలో విచ్చుకొనును
ఎక్కడిదీ మెరుపు తీగ
ఆకసాన అల్లుకొనును,

ఏ కలలో సుందరివో
జడనురాలు పూలా యివి?
ఏ ప్రేయసి అధర మందు
మెరసినట్టి భావములా?

తిమిరాలే భ్రమరాలై
తిరుగుతున్న వేమివింత
మాధవియై ఆకాశము
మొగ్గ తొడిగ అనువంత—

ఒకే ఒక్క మనసులోని
వివిధములౌ అనుభూతుల
సితారాల సరాగాల
సమ్మేళనమూ తారలు—

విరహబాధ కోర్వలేని
విరహార్తుని విరిశయ్యో!
లోకముపై విసరుతున్న
మారుకరముల శర జాలమొ!

—వడ్డాది సత్యనారాయణమూర్తి

'థాంక్యూ హనీ! నువ్వు ఫీలవుతావేమో నని ఈ ఆలోచన వచ్చినా నీకు చెప్పలేదు.'

మర్నాడే రెండేగదులున్న ఓ పెంకుటింట్లోకి మారిపోయారు. అదివరకు అవసరం అనుకొన్న వస్తువులన్నీ అనవసరంగానూ, వ్యర్థంగానూ కనిపించసాగినయి. అన్నీ రెక్కలు కట్టుకొని ఇంటి ఖర్చుగ్గాను ఎగిరిపోతున్నాయి. అతనికి రాన్రాను చిరాకు పెరిగిపోతోంది. దిగులుతో మనిషి చిక్కి సగమయ్యాడు.

'ఇవాళ ఆ రాస్కెల్ మోసం చేశాడు హనీ! ఉద్యోగం తప్పకుండా ఇప్పిస్తానని ...తీరా ఏ ఉద్యోగం చూపించాడో తెలుసా? కూలీలమీద మేస్త్రీ...నాలుగూ దులిపేసి వచ్చేశాను. సేల్స్ మేనేజరుగా పన్జేశాను కనీసం దానికి దగ్గర్లోనయినా ఉద్యోగం దొరక్కపోతే ఎలా?...ఇంకా కొంచెం అవమానం ఉంది. బహుశా అది ప్రాణంతో పాటే పోతుంది!'

'హనీ! అదిగాకపోతే ఇంకో చోట...' అతన్ని సముదాయిస్తూ అంది జయ.

'నీకు తెలీదు హనీ! టార్చర్‌గా ఉంది!' రెండు చేతుల్తోనూ తల పట్టుకొని కూలబడుతూ అన్నాడతను.

మరో రెండు నెలలు గడిచిపోయినయి. ఒకోసారి అతను జయమీదే విసుక్కొంటున్నాడు. ఆమె వంటిమీద నగలన్నీ ఒకటొకటే ఖర్చయిపోతూంటే అతనికి పిచ్చెక్కినట్లు అనిపించసాగింది. ఒకోసారి కోపంగా ఇంటికొచ్చేవాడు.

'వాడు శేఖర్‌గాడు లేడూ? ఎంత మంచి ఫ్రెండో నీకు తెలుసుగా హనీ! కనబడి, మన సంగతి విని, ఎలా పారిపోయాడో తెలుసా? డబ్బడుగుతా ననుకొన్నాడేమో రాస్కెల్! నేనా? సంతోషంగా ఛస్తాను గాని ఎవడినీ దమ్మిడీ అడగను...' ఆవేశంతో అతను ఇంట్లోంచి బయటకూ కదల్లేదు.

ఓ రోజు అర్ధరాత్రి జయను నిద్ర లేపాడతను.

'ఏమయింది?' అంది జయ ఆత్రుతగా.

'మనగురించే ఆలోచిస్తున్నాను హనీ! ఉద్యోగం ఉన్నప్పుడు మనకెప్పుడయినా ఇలాంటి పరిస్థితి వస్తుందని అనుకొన్నామా? జీవితం స్థిరపడిపోయిందని—అంతా సవ్యంగా, సాఫీగా జరిగిపోతుందనీ

ఎంత ధైర్యంగా అనుకొన్నాం? ఉద్యోగం తప్పితే మనకి మరేమీ రక్షణలేదనీ— లేకుండాపోతుందనీ ఎందు కాలోచించలేదు? మనిషి బ్రతుకింత అనిశ్చితంగా ఎందుకు తయారయింది? ప్రభుత్వానికేమీ బాధ్యత లేదా?'

'ఇప్పుడదంతా ఎందుకూ? నిద్ర పోరాదూ? నీకు దొరికేదే ఈ ఆరుగంటల విశ్రాంతి. ఈ కాసేపుకూడా ఎందు కిలా మనసు పాడుచేసుకొంటావ్?'

దీనంగా అంది జయ.

అతను మాట్లాడకుండా పడుకొన్నాడు. లైటు ఆర్పేసి తనూ పడుకొంది జయ. రాజాకి ఉదయం మెలకువ వచ్చేసరికి నీలి ఏడుస్తోంది.

'ఎందు కేడుస్తోంది?' అడిగా డతను.

జయ ఏమీ జవాబు చెప్పలేదు. విన నట్లే తనపని చూసుకోసాగింది.

'ఏంకావాలి నీలీ?'

'నన్ను స్కూల్‌కి వెళ్ళొద్దంటోంది మమ్మీ...'

రాజాకి అర్థమయింది. మనసంతా వికల

# రిట్రెంచ్ మెంట్

మయిపోయిం దతనికి. నిజమే! !

ఈ పరిస్థితులో నీలిని స్కూల్ మానిపించటంకంటె చేసేదేముంది.

రోజులు గడిచిపోతున్నాయి. రాత్రానూ తిండికికూడా గడవటం కష్టమయి పోతోంది.

'ఇవాళ ఇంటర్వ్యూ కేమయిందో తెలుసా? మీ ఫ్రెండ్‌కూడా వచ్చింది అదే... భానుమతేనాపేరు?... ఇందుమతా? ...ఏదోమతి. ఉన్నదొక్కటే పోస్టు–పది మంది మగాళ్ళం—ఒకే ఒక్క ఆడది... ఒక్క సంవత్సరం అనుభవం ఉందిట. అయిదేళ్ళ అనుభవం ఉన్నా నన్నొదిలేసి ఆమెని సెలక్టు చేసుకొన్నారు...మీ ఆడాళ్ళు సగం తినేస్తున్నారు మా అపర్చు నిటీస్‌ని...' నవ్వుతూ అన్నాడు ఓరోజు.

ఆ తరువాత వారం రోజుల వరకూ ఇల్లు కదల లేదతను.

'ఇంక ఎక్కడికీ పోదల్చుకోలేదు హనీ! ఏమయినా కానీ!' అంటూ కూర్చుండి పోయాడు. వారం రోజులవగానే ఒక్క ఉదయం మళ్ళీ తిరగటం మొదలు పెట్టాడు; పదిహేను రోజులలా వేళకు తిండీ నిద్రా లేకుండా తిరుగుతూనే ఉన్నాడు.

'ఈసారి తప్పకుండా వస్తుంది హనీ! ఈ కంపెనీ పర్సనల్ ఆఫీసర్ నన్ను గుర్తుపట్టాడు. అదివరకు సేల్స్‌మేనేజరుగా నేనున్నప్పుడు ఇద్దరం కలుసుకొన్నాం. ఓ సారి... తప్పకుండా నాకీపోస్టు ఇస్తానని ప్రామిస్ చేశాడు?' అన్నాడు ఆనందంగా ఓరోజు రాత్రి ఇంటికొచ్చి.

ఆ ఆనందం వారం రోజులు తిరక్కుండానే కరువై పోయింది.

ఎప్పుడూ లేనంతగా నిస్పృహ పడి పోయాడు.

'ఇది మరీ అన్యాయం హనీ! ఎవరి మాట నమ్మాలో ఎవరి మాట నమ్మ కూడదో కూడా తెలీటం లేదు. అందరూ అన్యాయం చేస్తున్నారు...' ఆరోజు అతను భోజనం కూడా చేయలేదు. జయ ఎంత బ్రతిమాలినా లాభం లేక పోయింది. అర్ధ రాత్రి ఆమెకు మెలకువ వచ్చేసరికి లైట్ వెలుగులో తననే చూస్తూ అతను కూర్చునుండటం కనిపించిందామెకి.

"రాజా! ఇంకా నిద్రపోలేదూ?'

'ఊహూ!'

ఆమె కళ్ళు చెమ్మగిల్లినయి.

'రాజా!' అంటూ అతన్ని తన మీదకు లాక్కొని నుదుటి మీద చుంబించింది. ఎంత ప్రయత్నించినా దుఃఖం ఆగలేదు.

'వద్దు రాజా! నువ్విలా దిగులు పెట్టుకోవద్దు...' ఏడుపు దిగమింగు కొంటూ అందామె.

'హనీ! నిన్నెలా తయారు చేశానో చూడు! ఈ మధ్య నెప్పుడయినా అద్దంలో చూసుకొన్నావా? పాలిపోయి, సన్నబడి — ఇదంతా నామూలానకదూ? అందర్నీ కాదని నన్ను ఎంచుకొన్నందుకా ఈ శిక్ష? తల్లిదండ్రుల్నీ, ఐశ్వర్యాన్నీ వెధవ 'ప్రేమ' అనే పదం కోసం వదిలేయటం అవివేకంగా అనిపించటం లేదూ?'

'రాజా! ఇంకేం మాట్లాడకు! నా మనసులో ఇప్పటికే బాధగా ఉంది. నీకు నమస్కారం చేస్తాను ...' ఉక్రోషంగా అందామె.


మీరు చదివారా! 'అంబడిపూడి'... కొత్త పుస్తకాలు

అసంతృప్తి, వాంఛలోవున్న స్త్రీల వింత పోకడలూ, విరుగుళ్ళూ...తిరుగుళ్ళూ... రెండు వేపులా పంచరంగుల ఆఫ్‌సెట్ ముఖచిత్రాలతో... వెలువడినాయి!

(1) అర్ధరాత్రి ఆవేశం! వెల: రూ. 1—50 | (2) సుఖమెక్కడ! వెల: రూ. 1—50

తెలుగు పాఠక లోకానికి అపరూప కథనం! వినూత్న ప్రయోగం!!


మీ ఊళ్ళో న్యూస్ ఏజంటును అడగండి! లేదా పది రూపాయలు మాకు పంపితే ఆరు రకాల అంబడిపూడి పుస్తకాలు రిజిష్టర్డు పోష్టులో పంపుతాము.

జలజ ప్రచురణలు : విజయనగరం-3.



ముఖ్య ప్రకటన

నెలకు రు. 5/— మాత్రమే వాయిదా చెల్లింపు— నేషనల్ జపాన్ మాడెల్ 1972, 5 ఏండ్ల గ్యారంటీ – పగులని క్యాబినెట్—3 బ్యాండ్లు ట్రాన్సిస్టర్ సర్క్యూట్ శక్తివంతమైన మరియు శక్తిహీనమైన ప్రపంచ స్టేషనులు వినగలరు. సెల్సు ఎక్కువకాలం పని చేయును. ఎలెక్ట్రిసిటీతో గూడ పనిచేయించవచ్చును. ప్రతిగ్రామమునకు/పట్టణమునకుపార్శిల్ ద్వారా పంప బడును. ధర రు. 165/— పూర్తి అడ్రసుతో వ్రాయండి.



MARPFY AGENCIES (WAPM) Kolhapur Road, Delhi-7

'అవును హనీ! నీ నగలన్నీ అయిపోయి నాయి. బహుశా కొద్దిరోజుల్లోనే మనకు భగవంతుడు తిండి కూడా దొరకనీడను కొంటాను, అప్పటికీ ఉద్యోగం దొరక్క పోతే...మనం మిగలము...'

'కాని నాకు నమ్మకముంది రాజూ! దేముడు మనని అన్యాయం చెయ్యడు...'

మిగిలిన రాత్రి ఇద్దరూ నిద్రపోలేదు. పీడ కలల్లాంటి ఆలోచనలతో గడిపేశారు. తెల్లరుజామున ఆమెకు కొద్దిగా నిద్ర పట్టింది. బాగా తెల్లారిం తర్వాతగాని మెలకువ రాలేదు. రాజు ఎక్కడా కనిపించ లేదామెకి. ఆరోజున ఇంటర్వ్యూ ఉందని చెప్పాడు. బహుశా అక్కడికి వెళ్ళి ఉండ వచ్చు అనుకొని ఊరుకుండి పోయింది.

'లేడీస్ ఆర్ ఈక్వల్లీ ఎలిజిబుల్' హనీ! నాకేం నమ్మకం లేదు ఈ ఉద్యోగం దొరుకుతుందని!' ఆఉద్యోగం కోసం అప్లై చేసిం దగ్గర్నుంచీ అంటూనే ఉన్నాడతను. అది గుర్తొచ్చి నవ్వుకొంది జయ.

అతను తిరిగి ఇంటికొచ్చేసరికి మధ్యాహ్నం రెండవుతోంది. దహించేసే ట్టున్న ఎండ. వడగాల్పులు! ఆకలి! ఇంచుమించు ఏనిమిదేళ్ళ కాఫీ త్రాగే అలవాటు పూర్తిగా మానిపోయింది — వారం రోజుల్లో! కాళ్ళు తేలిపోతున్నాయి ఓపికలేక.

ఇంటి ముందు కారు చూసి తక్కున ఆగిపోయాడతను. అదే కారు. ఇంట్లోకి నడిచాడతను. రాఘవరావు కుర్చీలో కూర్చొని ఉన్నాడు. జయ గోడవారగా నిలబడి ఉంది. సిల్కు చాపమీద నిద్ర పోతోంది.

'హల్లో రాజూ!' అన్నాడు రాఘవరావు.

'హలో...' అని అస్పష్టంగా గొణిగి 'ఎప్పుడొచ్చారు?' అన్నాడు రాజు.

'నిన్న! రాగానే మీ పాతఇంటికెళ్ళాను. మారిపోయినట్లు చెప్పి - ఈ అడ్రసిచ్చారు వాళ్ళు...!

'అవును! మారాల్సి వచ్చింది ..' కమిలిన మొఖంతో అన్నాడు రాజు.

'అఫ్‌కోర్స్!... మనిషనేవాడెవడైనా సరే పరిస్థితులకు బానిసే!' అన్నాడు రాఘవ రావు నవ్వుతూ.

లోపల గదిలోకి నడిచాడు రాజు.

రాఘవరావు ఎందుకొచ్చినట్లు! తమ పరిస్థితి తెలిసా? జయను పరామర్శిస్తా నా? డబ్బిద్దామనా?

'నేను వెళ్తాను మరి...' గుమ్మం దగ్గరకొచ్చి అన్నాడతను.

అతనితోపాటు బయట గుమ్మంవరకూ వెళ్ళాడు రాజు.

'వస్తా జయా!'

మౌనంగా నవ్వింది జయ. కారు వెళ్ళి పోయింది.

'ఎందుకొచ్చాడు?'

'ఎందుకేమిటి? ఊరికనే'

'ఏమంటాడు?'

జయ జవాబు చెప్పలేదు దానికి.

'పదండి! ముందు భోజనం చేద్దురు గాని...' అంది లోపలకు నడుస్తూ.

ఆమె వెనుకే నడిచాడు రాజు. అతని క్కావల్సిన సమాధానం దొరకలేదు.

భోజనం వడ్డించిందామె.

'నిన్నుచూసి జాలిపడుతున్నాడా?'

అతనివంక విసురుగా చూసిందామె.

'ఏం? తప్పా? మన పరిస్థితి చూస్తే హృదయం ఉన్నాడెవడయినా జాలిపడ తాడు!'

'నిన్ను తనతో వచ్చెయ్యమంటున్నాడా?'

ఆమె కళ్ళల్లోకి ఉక్రోషం చిమ్ము కొచ్చింది.

'నీకేమయినా మతుందా? ఏందుకలా అర్థంలేని మాటలు మాట్లాడతావు?'


'మతుండే మాట్లాడుతున్నాను! నిన్ను నానా బాధలూ పెడుతున్నాను. అదుక్కునే దానిలా తయారుచేశాను. అలాంటప్పుడు నిన్ను గుండెల్నిండుగా ప్రేమించిన బావ ఏం మాట్లాడినా ఆశ్చర్యపో నవసరంలేదు. ఇప్పటికయినా మించిపోయిందిలేదు, తనతో వచ్చెయ్యమని అనుంటాడు. నువ్వేమో సందిగ్ధంలోపడి...'

'రాజూ!' కాళిలా అరచింది జయ.

రాజు ఆమెవంకచూసి తల దించు కొన్నాడు.

'సే దట్ యూ ఆర్ సారీ!'

అతనేమీ మాట్లాడలేదు. ఆమె అక్కడి నుంచి విసురుగా వెళ్ళిపోయింది. అనూ లేచి చేయి కడుక్కొన్నాడు రాజు. చాలా సేపటివరకూ సిల్కు ప్రక్కనే చాపమీద పడుకొని ఆలోచనల్లో మునిగిపోయాడు. జయపట్ల తన ప్రవర్తన చాలా అసహ్యం గానూ, అమానుషంగానూ కనిపించిం దతనికి. అంత బలహీనత తన్నెలా ఆవ హించిందో తెలీటంలేదు. ఎప్పుడూ ఇంత హీనస్థితికి దిగజారలేదు. కేవలం తన కోసం, తనతో వచ్చిన జయ గురించి అంత నీచమయిన ఆలోచన ఎందుకొచ్చిందో అర్థం కాలేదు. ఆమె మనసు గాయపడింది. ఆడది ఎన్నిబాధలయినా సంతోషంతో భరి స్తుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా చిరు నవ్వుతో ఎదుర్కొంటుంది. కానీ ఇలాంటి అవమానం భరించలేదు. ఇక్కడే ఆమె మనసు ముక్కలయిపోతుంది. రాజుకి కళ్ళ వెంబడి నీళ్ళు తిరిగినయి. నెమ్మదిగా లేచి



# కోరవలసినదేది?



బులుసు వేంకటరమణయ్య—ధర్మపథం

✱ ఒకప్పుడు కాకపోతే, మరొకప్పుడయినా, మనిషికి— తన జీవితం స్థిరం కాదనీ, ఎప్పుడో తాను శరీరాన్ని విడవవలసి వస్తుందనీ తెలియకపోదు. అందువల్ల— ముక్తిని పొందవలెననే కోరిక ఉండడమున్నూ సహజమే!

ముక్తి అనేది అంత సులభంగా లభించేది కాదు. దానికి ఎంతో పరిశ్రమ, నిష్ఠ మొదలైనవి కావాలి. అవి ప్రయత్నపూర్వకమైనవే కాని ఉన్నపాటున వచ్చేవి కావు. ఉదాహరణకు — ఒక మనిషి పడుక్కొని ఉన్నాడనుకుందాము. అతనికి పరుగెత్తాలనే కోరిక కలిగింది. ఆ కోరిక నెరవేరడానికి అతడు ఏమి చెయ్యాలి? మొదట మెల్లగా లేవాలి. లేచి కూర్చోవాలి. తర్వాత నిలవాలి. నిలిచిన తర్వాత పరుగెత్తాలి. అప్పుడే అతనికి పరుగెత్తడం సాధ్యపడుతుంది. పడుక్కొన్న పళంగా పరుగెత్తడం సాధ్యపడదు. ఒకవేళ తొందరపాటున ప్రయత్నించినా — ఆ ప్రయత్నం వల్ల శరీరానికి బాధకలగడమే తప్ప ఫలితం ఉండదు.

ఆ విధంగానే ముక్తి పొందడానికి ముందుగా జరగవలసిన సాధనాలు విన్నో ఉన్నవి. క్లిష్టమైన వాటిని మనం అనుసరించనక్కరలేదు. తపోనిష్ఠలు అక్కర్లేదు. మానవుడు ఉండవలసిన విధంగా మనం నడుచుకొన్నప్పుడు — అన్ని విధాలా పురోగతి కలిగి క్రమంగా కొంత కాలానికి సంకల్పం నెరవేరుతుంది.

మానవులమై ఉన్నందుకు మనం నడుచుకోవలసిన విధానమెటువంటిది?

నేనూ మానవజన్మ ఎత్తి మానవులు నడుచుకొనే విధంగా నడుచుకోకపోతే నా జీవితమువల్ల ప్రయోజనం ఏమిటి? అని ఆలోచించి పరార్థ దృష్టిని పెట్టుకోవలసి ఉంటుంది. మానవుడన్నవానికి స్వార్థం లేకుండా ఉండదు. దాన్ని చంపుకోవడం మానవమాత్రునికి సాధ్యం కానే కాదు. స్వార్థ పరార్థ భావాలు మనలో సమానమైన పాళ్ళలో (అంటే చెరి ఏభయి పాళ్ళలో) ఉన్నాయని అనుకుందాం. అట్టి స్థితిలో మనం స్వార్థంలో ఒకపాలు తగ్గించి, పరార్థం విషయంలో ఒకపాలు హెచ్చించి— ఏభై యొక్క పాలు నిస్వార్థత ఉండేటట్లు ప్రయత్నించాలి. అలా క్రమంగా దాని పాళ్ళు హెచ్చిస్తూ స్వార్థపరతపైని వుండే దృష్టిని తగ్గించుకోవాలి. ఆచరణలో పెట్టే సంకల్పం వుంటే యీ ప్రయత్నం సఫలం కాక తప్పదు. అప్పుడు పరాత్పరుని కృప మనం పొందడానికి ఎంతో అవకాశం వుంది. ఆ కృపమూలంగానే తరించే ఉపాయాలూ మనకు తెలుస్తాయి. అంతేకాకుండా తరించే ఉపాయాలను అనుభవజ్ఞుల వల్ల తెలుసుకొనుటకు ఎంతో అవకాశం వుంది. అట్టివారు మనం కోరకుండానే మనకు వాటిని తెలియజేస్తారు.

మోక్ష మార్గానికి మొదటి మెట్టు మానవుడు మానవుడుగా ప్రవర్తించడానికి చేసే ప్రయత్నం! ●

---

## రిట్రెంచ్ మెంట్

ప్రక్కగదిలోకి నడిచాడు. జయ మంచంమీద పడుకొనిఉంది. ఆమె కళ్ళవెంబడి నీళ్ళు తారికలు కట్టేనయి.

అతనికి దుఃఖం ఆగటంలేదు: రెండు [illegible]

గుండెలకు గట్టిగా హత్తుకొన్నాడు.

'హానీ! ఏమిటేమిటో బాగాను... [illegible]'

'నువ్వింత అప్సెట్ అయిందుకు కవుతున్నావ్ రాజా. ఇక ఉద్యోగమే దొరకదన్నట్లు ప్రవర్తిస్తున్నావ్! ఆడదానికూ [illegible] అన్యాయమయిపోతే ఎలా?'

'ఏమిటో హానీ! ఎందుకో చాలా భయంగా ఉంది!'

'భయపడి నువ్వు చేయగలిగిందేమయినా ఉందా?'

అతను జవాబివ్వలేదు. ఆమె గుండెల మీద తలఉంచి మౌనంగా ఊరకుండిపోయాడు. 'పోస్ట్' అన్న కేకవిని వేగంగా ఆత్రుతగా బయటకు నడిచాడతను. రెండు కవర్లు వచ్చినయి పోస్ట్‌లో.

ఆత్రుతుగా విప్పి చూశాడు.

ఒక కంపెనీలో అతన్ని అసిస్టెంట్ సేల్స్ మేనేజర్‌గా నియమించినట్లూ వారంరోజుల్లో జాయినవ్వాలనీ; వ్రాసి ఉంది.

రెండో కవర్ తీసిచూశాడతను.

జయ పేరు సంబోధించి ఉందందులో.

మరో కంపెనీలో ఆమె స్టాటిస్టికల్ ఇన్‌వెస్టిగేటర్‌గా సెలక్ట్ అయినట్లు వెంటనే జాయినవ్వాలనీ ఉంది.

'జయా ఏమిటిది?' ఆశ్చర్యంగా అడిగాడతను.

ఆమె గర్వంగా నవ్వింది.

'అవును? డిగ్రీ ఉంచుకొని ఇంట్లో కూర్చోడ మెందుకని నేనూ అప్లయ్ చేశాను. మీకు తెలీకుండా ఇంటర్వ్యూకి కూడా వెళ్ళాను.

దీనికి ఇన్‌స్పిరేషన్ ఎవరో తెలుసా?!

'ఎవరు?'

'నువ్వే!'

అతను నమ్మలేనట్లు చూశాడు!

'అవున్సార్! నువ్వంటూండేవాడివి గదా! 'లేడీస్ ఆర్ ఈక్వల్లీ ఎలిజిబుల్' ఆ వాక్యమే నా ప్రాణాలు తీస్తోందని... అప్పుడే తట్టింది. ఆ ఛాన్స్ నేనెందుకు తీసుకో కూడదని...'

'రక్షించావ్ జయా! ఇప్పుడు ఇద్దరం ఉద్యోగాలు చేస్తుంటే ఎంత ధైర్యంగా ఉంటుందో తెలుసా? మనకిప్పుడు పూర్తి రక్షణ ఉంది. నాకిప్పుడెంత కాన్ఫిడెన్స్ వచ్చిందో తెలుసా?...'

ఆనందంగా, ఉద్వేగంగా వ్రాట్లాడుతోన్న అతని కళ్ళల్లోకి చూస్తూంది [illegible] ●